# ధనూరాశిఫలితములు

మూల:1,2,3,4పాదములు
పూ॥షాడ:1,2,3,4పా॥ఉ.షాడ:1పా



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 8 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 6 | అవమానం | - | 3 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 10ట లోహమూర్తి. తదుపరి 11ట సువర్ణ మూర్తి. శని వత్సరమంతయు 1ట సువర్ణమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 9ట, కేతువు 3ట తామ్రమూర్తులు తదుపరి రాహువు 8ట, కేతువు 2ట తామ్రమూర్తులు.

ఈ రాశివారికి విద్యా సంపత్కారుడైన గురుడు సంవత్సరాది నుండి 2017 సెప్టెంబరు 12 వరకు రాజ్యస్థానంలో తదుపరి వత్సరాంతమంతయు లాభంలోను సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు జన్మరాశి తదుపరి వక్రించే జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వ్యయరాశి తదుపరి అక్టోబరు 26 నుండి వత్సరాంతము వరకు జన్మరాశిలోను సంచరించును. రాహువు వత్సరాది నుండి 2017 ఆగష్టు 17 వరకు భాగ్యస్థానంలోను సంచరించును. కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు తృతీయంలో తదుపరి సంవత్సరాంతము ధనస్థానములోను సంచరించును. పరిశీలించగా వీరికి గురుడొక్కడే యోగించును. రాహువు ఆగష్టు 17 వరకు అనుకూలుడు. శనిబలము, కేతు బలము లేవు. గురుని రాజ్యస్థాన సంచార కాలము సకల కార్యసిద్ధి. పుత్రమూలక లాభం. శని జన్మ, ద్వాదశ రాశుల సంచారకాలంలో త్రిప్పట, ధన వ్యయము, కాలయాపన, చింత, ఆరోగ్యభంగము.

రాహువు భాగ్యరాశి సంచారకాలంలో పుత్రమూలక సుఖం, ధనలాభం, నీచ దేవతోపాసన, అష్టమరాశి సంచార కాలములో మనోవ్యాకులము, స్థానచలనము, ఆరోగ్యభంగం. ధననాశనం. కేతువు తృతీయ రాశిసంచారం దుఃఖం. సోదర మూలక కలహం, ద్వితీయరాశి సంచారకాలం మానసిక ఆందోళనలు, భయం. పరిశీలించగా వీరు గురుబలముచే ఎంతటి కార్యమునైనను పూర్తి చేయగలరు. విద్యార్థులు, గ్రేడులను సాధింతురు. ఉపాధ్యాయులకు పై అదికారుల మెప్పు. వ్యవసాయదారులకు రెండు పంటలు అనుకూలము. ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులు వత్సరారంభం నుండి మధ్య వరకు లాభముల నార్జించినను చివర కొంత నష్టములను పొందవలసి వచ్చును. న్యాయవాదులు, వైద్యులు, కళాకారులు సన్మానములు. పాడిపరిశ్రమ, పౌల్ట్రీలు వారలకు కొంతవరకే లాభము. వృత్తి పనివారలకు సామాన్యము. ఏలినాటి శనిజన్మ, వ్యయ రాశుల సంచారము, రాహువు అష్టమరాశి సంచారము ఎంతటి వారినైనను క్రుంగదీయును. ధనస్థాన చలనములు.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'3'**.1,2,5,9 తేదీలు, సంఖ్యలు, ఆది, బుధ, గురువారములు కలసిన యోగించును. శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు. తిలదానమిచ్చుట, శనివార నియమములు, ఆంజనేయ ఆరాధన మేలు. రాహు, కేతు దోష నివారణకు సుబ్రహ్మణ్యారాధన, స్తోత్రపారాయణ, దుర్గా స్తోత్ర పారాయణ, మంగళ, శుక్రవార నియమములు కొంత మేలు కలుగును.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.